1987 దీపావళి కథల పోటీలో రు 700/-లు బహుమతి పొందిన కథ

# మమతల శిఖరం

"అమ్మా! వెళ్ళొస్తాను" మోటార్ సైకిల్ బయటకు తీస్తూ కేక వేసాడు మౌళి.

"మంచిది నాయనా జాగ్రత్త. రద్దీగా వున్న దగ్గర బండి దిగి పోయి నడిపించుకుని వెళ్ళు." గుమ్మం వరకు వచ్చి జాగ్రత్తలు చెప్పింది వర్ధనమ్మ.

"అలాగే నమ్మా, నువ్వు రెండు పూటలా మందు త్రాగడం మరచి పోకు. సాయంత్రం తొందరగా వచ్చేస్తాను. డాక్టరు దగ్గర కెళదాం" మోటారు సైకిలు స్టార్ట్ చేస్తూ అన్నాడు మౌళి.

ఆఫీసు కెళుతున్న మౌళిని కనుచూపు మేర దాటేంత వరకు చూస్తూ ద్వారం వద్దే నిలబడి పోయింది వర్ధనమ్మ.

మౌళి తన పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకి ముగ్ధురాలైన వర్ధనమ్మ కళ్ళు అప్రయత్నంగా వర్షించాయి



లోకంలో ఏ కన్న కొడుకు తన తల్లిని ఇంత గారాబంగా చూసుకోడేమో! నిజంగా తనెంత పుణ్యం చేసుకుంది? వృద్ధాప్యం పైనబడి వంట్లో జవసత్తువులు క్షీణించి ఆ పరమేశ్వరుని పిలుపు కోసం ఎదురు చూస్తూ భారంగా రోజులు నెట్టుకొస్తున్న సమయంలో అమ్మా నేనున్నాను నీకేం భయం లేదు అంటూ చేయి పుచ్చుకుని నడిపించే సుపుత్రుడున్నాడంటే తానే జన్మలో చేసుకున్న సుకృతమో!

వెధవా నూనె అంతా వొలక బోసేస్తావా? ముదనష్టపు వెదవా నీకీ రోజు అన్నం పెడితే ఒట్టు. రెండ్రోజులు పస్తు పెడితే గాని నీ రోగం కట్టదు శని గొట్టులా దాపరించావు అవతలకు పోయి తగలడు. నీ ముఖం నాకు చూపించకు

శాపనార్థాలు

వెంటనే దభీ దబీ మన్న శబ్దం

అమ్మోయ్ బాబోయ్ పసివాడి ఆర్తనాదం మళ్ళీ శాపనార్థాలు

అమ్మా నన్ను కొట్టకమ్మా చేయి జారి పడిపోయింది నేను కోరుండి పడేయలేదు నన్ను కొట్టకమ్మా ఎల్లాడి ఘోష

పసివాడి ఆక్రందనకు వర్ధనమ్మ చలించి పోయింది ఎడికెడు మెతుకుల కోసం సవతి తల్లి పెట్టే బాధలన్నీ సహిస్తున్న తొమ్మిదేళ్ళ బాబ్జీ రూపం కళ్ళు ముందు దీనంగా కదలాడ సాగింది

మీనాక్షి వాడిని తిట్టని క్షణం లేదు

శాపనార్థాలు పెట్టని ఘడియ లేదు

చేయి జేసుకోని రోజంటూ లేదు

ఇవాళ ఆమె ప్రవర్తన తారస్థాయికి చేరుకుంది

ఆమె ఆగ్రహానికి ఎల్లాడేమై పోతాడో నన్న వూహ రావడంతో గబీలుమని ప్రక్కింటి వాటాలో కెళ్ళి బాబ్జీ చేయి పుచ్చుకుని బయటకు లాగింది వర్ధనమ్మ

ఎందుకమ్మా మీనాక్షి నీకా ఎల్లడంటే అంత ద్వేషం పసిపిల్లలు దైవంతో సమాన మంటారు వాళ్ళనేమన్నా ఆ దేవుణ్ణి దూషించినట్లే అవుతుంది. నీకు వాడి మీద కోపం వచ్చినప్పుడు మా ఇంటికి పంపించేయమని నీకెన్నో సార్లు చెప్పాను గొడ్డును బాదినట్లు వాడిని చితగబాదుతూ వుంటే నేను చూడలేను

వర్ధనమ్మ మాటలకు మరింత రెచ్చిపోతూ, మీకేం తెలుసండి పెడల్లోకి కొట్టు కెళ్ళి నూనె పట్టుకు రారా అంటే చక్కగా రోడ్డు మీద సీసా ఎత్తేస మొండి చేతులతో వచ్చాడు ముందు కొచ్చింది మీనాక్షి మరో రెండు గుద్దులు గుద్దడాని కన్నట్లు.

బాబ్జీగాడు వణికిపోతూ వర్ధనమ్మగారి కాళ్ళను గట్టిగా చుట్టేసుకున్నాడు వాడి పరిస్థితికి ద్రవించుకు పోయిందావిడ హృదయం. ఇకనుండైనా వాడి వంటి మీద చేయి పడకుండా చూడాలి దానికి తనేం చేయగలదు? ఎందుకు చేయలేదు? ఆమె మనసు మారేలా చెయ్యాలి, బిడ్డ మీద ప్రేమ కలిగేటట్లు చూడాలి

వయసులో నువ్వు నా కంటి చాల చిన్నదానివి మీనాక్షి. అనుభవం నేర్పిన పాఠాలన్నీ చదువుకుని పండి పోయిన ముదుసలిని నేను. నువ్వు కోపం తగ్గించుకుని సావకాసంగా వినగలిగితే నాలుగు ముక్కలు చెబుతాను అన్నది వర్ధనమ్మ అనునయంగా

ఎమిటన్నట్లు కళ్ళెత్తి చూసింది మీనాక్షి

ఒకప్పుడు స్త్రీ నలుగురు కొడుకులైనా పుట్టాలని కోరుకునేది ఎందుకో తెలుసా? కాటికి కాళ్ళు చాచే సమయంలో ఏ ఒక్కడైనా తనని చూడకపోతాడా అన్న ఆకాంక్షతో ఐతే ఈనాడు కాల మాన పరిస్థితుల దృష్ట్యా ఆడైనా మగైనా ఇద్దరే చాలనుకుంటున్నారు ఏది ఏమైనా నీ కడుపున కలిగింది ఒక్కగాని ఒక్క నలుసు చివరికంటా వాడు నిన్ను ప్రేమగా చూసుకుంటే పరవాలేదు లేనినాడు నీ సవతి కొడుకు బాబ్జీయేనా నిన్నాదుకోవచ్చు అందు వల్ల వాడిని కొట్టి తిట్టి దూరం చేసుకోకు కడుపున పుడితేనే బిడ్డలు లేకుంటే కారనుకోవడం శుద్ధ అవివేకం హితోపదేశం చేసింది వర్ధనమ్మ

అదేమిటండీ అలా మాట్లాడుతారు నా కొడుకు రాజేష్‌కి నేనంటే ప్రాణం నన్నొదిలి వాడు ఒక్క క్షణం కూడ వుండలేడు అలాగే వాడంటే నాకూ ఎంచప్రాణాలు వాడు కోరిందెప్పుడూ నేను కాదనను. మొన్న కీ బొమ్మలు కావాలన్నాడు వెంటనే కొన్నాను ఇవాళ చిన్న సైకిల్ కావాలని పట్టుబట్టాడు కాదనలేదు ఇంత గారాబంగా వాడిని పెంచుతున్నప్పుడు వాడికి నా మీద ఎందుకు ప్రేమ వుండదు? అడిగింది మీనాక్షి

ఒక్క మాట నీకంటే ప్రేమగా ఆప్యాయంగా చూసుకున్నాను నా కొడుకుని వాడి బవిష్యత్తు కోసం ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకున్నాను ఇంత చేసినా రెక్కలొచ్చాక వాడు రెక్కలుడిగిన నన్ను విడిచి పెట్టి వెళ్ళిపోయాడంటే నువ్వు నమ్మలేవు వారానికో రోజు కుక్కకు పడేసినట్లు పట్టెడన్నం పడేస్తే ఆ నాలుగు మెతుకులు కతికానన్న కృతజ్ఞతతో ఈ అవసాన దశలో నన్నెంతో అబిమానంగా అపురూపంగా చూసుకుంటున్నాడు



# వ్యక్తిగతం

## సైనిక నేత పదవీ కాంక్ష



దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలోని ఫిజీ ద్వీపం గత ఐదారు నెలలుగా అల్లకల్లోలంగా ఉన్నది. ఈ అల్లకల్లోలానికి కారకుడు కల్నల్ సితివెని రబూకా. భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ దేశంలో ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలలో అప్పటి ప్రధానమంత్రి రాతు సర్ కమిసెసె మారాను ఓడించి డాక్టర్ తిమోసి బవద్రా అధికారంలోకి వచ్చారు. బవద్రా ఫిజి లేబర్ పార్టీ నాయకుడు. ఆ పార్టీలో అన్ని జాతుల ప్రజలున్నప్పటికీ భారతీయులదే ప్రాబల్యం. ఈ పార్టీ గెలుపును సహించలేని సైనికాధికారి రబూకా మే 14న మొదటిసారి తిరుగుబాటు జరిపి బవద్రాను కూలదోసి, మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పరచారు. ఆ తర్వాత రబూకా ప్రభుత్వం చట్ట వ్యతిరేకమైనదని న్యాయస్థానం ప్రకటించడంతో అధికారం గవర్నర్ జనరల్ రాతు సర్ పెనాలా గనిలావ్రుప దక్కింది అయన ఏర్పరచిన ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని సెప్టెంబర్ 25 న రబూకా మళ్ళీ కూలదోసి తనను తానే ప్రభుత్వాధినేతగా, రాజ్యాధినేతగా ప్రకటించుకున్నాడు. ఫిజీని రిపబ్లిక్‌గా ప్రకటించాడు....

## వేదన మధ్య విజయమే ప్రతిభ



మొదటి ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మూడు విజయాలు, మరుసటి సంవత్సరం లాస్‌ఎంజెల్స్ ఒలింపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించిన పరుగు వీరుడు కార్ల్ లూయిస్ రోమ్‌లో జరిగిన రెండో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు బంగారు పతకాలు మాత్రమే సాధించ గలిగాడు కాని 1983 కన్న ఇప్పుడే నేను ఎక్కువ విజయాలు సాధించా ననుకుంటున్నాను ఈ సంవత్సరం నాకు నిజంగా కష్టతర మైనటువంటిది అన్నాడు లూయిస్ గాయాల బాధ మాత్రమే గాక తండ్రి మరణం వల్ల మానసిక వేదనను కూడ అనుభవిస్తున్నానని, అందువల్ల రోమ్‌లోనే తనలోని ప్రతిభ వెల్లడయిందని అయన అన్నాడు......

## సహగమనానికి శంకరాచార్య సమర్థన!



మధ్యయుగాల పాశవిక మూఢాచారానికి రూప్ కన్వర్ బలైపోయిందని దేశ వ్యాప్తంగా ఒక వైపు హాహాకారాలు చెలరేగుతుండగా పూరీశంకరాచార్య స్వామి నిరంజన్ దేవ్ తీర్థ సతీ సహగమనాన్ని సమర్థిస్తున్నారు సతీ సహగమనాన్ని నేరంగా పరిగణిస్తూ రాజస్థాన్ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్డినెన్స్‌ను అయన బహిరంగంగా ఖండించారు. సతీసహగమనం చేసిన రాజపుత్ర స్త్రీలందరినీ ఈ ఆర్డినెన్స్ అపహాస్యం చేస్తున్నదని బలవంతంగా సహగమనం చేయించడాన్ని

---

మౌళి

చంద్రమౌళి నీ కన్న కొడుకు కాదా? ఈ మారు ఇంతలేసి కన్నులు చేసి ఆశ్చర్యంగా చూసింది మీనాక్షి

కాదమ్మా వాడు నాకు ఏమి కాదు వారాలబ్బాయిగా మా ఇంట చేరి అంతా వివరంగా చెబుతాను ఇలా కూర్చో నా జీవిత గాథ విన్నాకైనా నీ మనసు మారగలిగితే నాకంత కన్నా కావలసింది మరొకటుండదు' అంది వర్ధనమ్మ మెట్ల మీద కూర్చుంటూ

ఆశ్చర్యంగా చెవులు రిక్కించి వర్ధనమ్మ చెప్పే మాటల్ని అతి శ్రద్ధగా వినసాగింది మీనాక్షి

* * *

## మమతల శిఖరం

అస్తమ సూర్యుడు తన వేడిమిని కోల్పోయి పశ్చిమాద్రిలోకి మెల్లగా జారుతున్నాడు. వైశాఖ మాసం చివరి రోజులు కావడం మూలాన్న పగలంతా ఉక్కపోతకు ఉడికిపోయిన ముకుందరావుగారు చల్లగాలి కోసం వాకిట్లో మంచం వాల్చుకుని నడుం వాల్చారు

వర్ధనమ్మ కూడా ఇంటి పనులన్నీ ముగించుకుని భర్త ప్రక్కనే కూర్చుంది

అప్పుడే ఎవరో అబ్బాయిని వెంటేసుకుని వచ్చారు రామం మాష్టారు

మాష్టార్ని చూడడంతోనే లేచి కూర్చున్నారు ముకుందరావు వర్ధనమ్మ లేచిపోయి గుమ్మం మీద కూర్చుంది

రండి ప్రక్కనే స్థలం చూపించారు ముకుందరావుగారు

మాష్టారితో వచ్చిన అబ్బాయిని ఎగాదిగా చూసింది వర్ధనమ్మ

' వీడిని పెంచుకుంటున్న సత్యవతమ్మ పోయింది అన్నారు మాష్టారు ఆ పిల్లాడిని చూపిస్తూ

"పాపం విచారం వ్యక్తం చేస్తూ ఆ కుర్రాడి వంక జాలిగా చూసారు ముకుందరావుగారు

జారిపోతున్న చెడ్డీ చిరుగుల లాల్చీ, తల్లికోసం ఏడ్చి ఏడ్చి వుబ్బిపోయి ఎర్రగా మారిపోయిన కళ్ళు, దీనాతి దీనంగా వున్న అతడి వదనం చూస్తే ఎంతటి పాషాణ హృదయమైనా వెన్నలా కరిగిపోక మానదు ఐతే వాడిని చూసిన వర్ధనమ్మగారి మనసు ఏ మాత్రం చలించలేదు పైపెచ్చు వాడి బరువు తన మీదెక్కడ పడుతుందోనని బెంగపడ్డది కూడా

వీడి తల్లి పోతూ పోతూ వీడికేదైనా జీవనోపాధి చూపించమని నాకప్పజెప్పింది నా ఉనికిమీకు తెలుసు కదా' వంటరివాణ్ణి నా వంతు బాధ్యతగా వాడికి రెండక్షరం ముక్కలు చెప్పగలను తప్ప మరేం చేయగలను? అందుకే బాగా ఆలోచించి ఏడిళ్ళల్లో వారాలు ఏర్పాటు చేసాను అందులో భాగంగా మీరో రోజు వాడికింత అన్నం

దానికంతగా చెప్పాలా మాష్టారు అలాగే కానివ్వండి అనుకోకుండా చేసే ఇటువంటి మంచి పనులే మనిషిని అవసాన దశలో ఆదుకుంటాయి"



నిరసించవచ్చు గాని స్వచ్ఛంద సతీదర్మాన్ని అంగీకరించాలని ఆయన అన్నారు మొత్తం మీద ఆర్డినెన్స్ ప్రజాస్వామ్యానికి మహా అవమానమని ఆయన అభిప్రాయం

## నేరస్తులకు కొత్త ప్రాంతాలు!



కర్నాటకలో హరిజనుల మీద అత్యాచారాలు పెరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి గుల్బర్గా జిల్లాలో ఒక హరిజన స్త్రీని రాళ్ళతో కొట్టి చంపేశారని, బెల్గాం జిల్లాలో కొందరు హరిజనుల చేత బలవంతంగా అగ్రవర్ణాల వారి మలం తినిపించారని వార్తలు వచ్చాక రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఆర్‌ఎల్ జాలప్ప మీద రాష్ట్ర శాసనసభలో ప్రశ్నల వర్షం కురిసింది. "హరిజనుల మీద అత్యాచారాలు జరిపిన వారిని జిల్లానుంచి బైటికి పంపే వీలు కల్పించే సవరణ గూండా వ్యతిరేక చట్టంలో తేనున్నాం" అని ఆయన జవాబు చెప్పారు దీనితో సంఘ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర వ్యాప్తంగా సంచరించడానికే అవకాశం దొరుకుతుందని విమర్శలు వచ్చాయి మొత్తానికి న్యాయశాఖ కూడా ఈ సూచనను ఇంకా ఆమోదించలేదు ఒక జిల్లాలో అత్యాచారాలు చేస్తే మరో జిల్లాలో చేసే అవకాశమివ్వడానికి శ్రీ జాలప్ప ప్రయత్నిస్తున్నారా?

## వదలని రాజకీయాలు!



రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులను రాజకీయ వేత్తలే అధిరోహించ వచ్చును గాని, ఆ పదవి స్వీకరించాక వాళ్ళు తమ రాజకీయాలు వదులుకోవాలి. కానీ ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఇంకా రాజకీయ మంతనాలు కొనసాగిస్తూనే ఉన్నారు. బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బిందేశ్వరి దూబేకు ఉద్వాసన జరగగల అవకాశాలున్నందున కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ భీష్మనారాయణసింగ్‌ను నియమించాలని ఆయన కోరుకుంటున్నారు. బీహార్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులతో ఆయన ఈ విషయం మాట్లాడి ప్రధానికి సిఫార్సు చెయ్యమని కోరారట. ఆయన ఇప్పుడున్న పదవికి ఉన్నటువంటి స్థాయి వల్ల ఆయన రాజ్యసభ అధ్యక్షుడు కూడా....

## సర్ పీటర్ మెడవార్ అస్తమయం



ఆధునిక శస్త్ర చికిత్సలో ప్రధాన భాగమైనటువంటి శరీర భాగాల అతుకుల చికిత్స విషయంలో పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త సర్ పీటర్ మెడవార్ ఇటీవల మరణించారు. గుండె పోటుతో మరణించే నాటికి ఆయన వయసు 72 సంవత్సరాలు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తెగిపోయిన నరాలను అతకడానికి ఉపయోగ పడే పదార్థాన్ని ఆయన కనిపెట్టారు తర్వాత చర్మాల అతుకులలో ఆ పదార్థం విరివిగా ఉపయోగంలో కొచ్చింది. శరీరంలో కొత్త చర్మం అతికినప్పుడు ఆ శరీరం నిరాకరించడానికి కారణం ఇమ్యునలాజికల్ స్పందన అని ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయానికి చెందిన సర్‌మెక్‌ఫర్లేన్ బ్రూనెట్ చేసిన సిద్ధాంతాన్ని పీటర్ పరిశోధనలు బలపరిచాయి. 1960 లో వారిద్దరికీ కలిపి నోబెల్ బహుమతి అందింది. ▢

---

ముకుందరావు ఆ మాటలు అంటున్నప్పుడు మాష్టారి కళ్ళు చెమ్మగిల్లాయి.

"మీ ఔదార్యానికి నా జోహార్లు" శలవు తీసుకుని వెళ్ళిపోయారు రామం మాష్టారు.

తనూహించినట్లే పిల్లాడి భారం తనపై పడటంతో చివాలున లేచి చిరాగ్గా లోపలకెళ్ళిపోయింది వర్ధనమ్మ

భర్త మాటకు నోరు విప్పలేక ఒప్పుకున్నదేగాని ఆమెకు సుతరాము ఇష్టం లేదు

కొడుక్కి కూర అన్నం పెడితే వాడికి ముందు రోజు మిగిలిపోయిన పాడి మెతుకులు గుమ్మరించి చేతులు కడుక్కునేది ఆకలి, రుచి ఎరుగదు నిద్ర సుఖమెరుగదంటారు వర్ధనమ్మ వడ్డించిన చారూ అన్నమే పంచభక్ష్య పరమాన్నంగా భావించి తిని పోతూ వుండే వాడా కుర్రాడు ఎవరే పని చెప్పినా శ్రద్ధగా చేస్తూ అందరి మన్ననలు పొందటమే కాకుండా క్లాసులో కూడ మంచి మార్కులు తెచ్చుకుని ఎంతో తెలివైన వాడుగా పేరు సంపాదించుకున్నాడు

తను పడేసిన మెతుకులు తిని చదూకుంటున్న మౌళి తన కొడుకు చంద్రం కంటె మిన్నగా చదువుకోవడం చూసి కన్ను కుట్టుకుంది వర్ధనమ్మకి

అప్పటి నుండి ఈర్ష్యతో ఏవేవో పనులు పురమాయిస్తూ వాడి చదువుకు విఘ్నం కలిగించేది

రోజులు దొర్లుతున్నాయి కాలంలో ఎన్ని మార్పులు? ముకుందరావుగారు గుండెపోటుతో మరణించారు. రామం మాష్టారుకు మరో వూరు బదిలీయైపోతే వెళ్ళిపోయారు.

ఆ రోజు మౌళికి, చంద్రానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.

అర్ధరాత్రి వరకు చంద్రాన్ని దగ్గర కూర్చోబెట్టుకుని చదివించింది వర్ధనమ్మ. వాడు మంచి మార్కులతో ఇంటర్ పాసైతే డాక్టరీ చెప్పించాలని ఆమె కోరిక

తన కొడుకు కంటె బాగా చదువుకుని మౌళి ఎక్కడ పెద్దవాడై పోతాడోనన్న దుగ ఆమెను నిలువెల్లా దహించివేసింది

ఉదయాన్నే లేచి చదువుకుని స్నానం చేసి గుడికెళ్ళి దైవాన్ని ధ్యానించుకుని ఆశీర్వాదం కోసం వర్ధనమ్మ దగ్గరకొచ్చాడు మౌళి.

"అమ్మా! ఇవాళ్టి నుండి పరీక్షలు. నన్ను ఆశీర్వదించి పంపమ్మా" వర్ధనమ్మగారి పాదాలను స్పృశించాడు మౌళి. వాడి కళ్ళల్లో దీనత్వం, మాటల్లో అమాయకత్వం వుట్టిపడుతున్నాయి.

నా ఆశీర్వాదం నీకెప్పుడూ వుంటుంది బాబు ఐతే నాకీ రోజు వంట్లో ఏమి బాగులేదు వెంటనే డాక్టరుకు చూపించుకుంటేగాని బతకను"

అమ్మా! బాధగా పిలిచాడు మౌళి

'కడుపులో ఏదో తెలియని బాధ ప్రేగులు లుంగలు చుట్టుకుపోతున్నాయి పట్నం పోయి



వైద్యం చేయించుకుందామన్నా నాకు తోడెవరూ లేరు చంద్రం పరీక్ష మానేసి నన్ను పట్నం తీసుకెళతానంటున్నాడు పాపం వెర్రినాగన్న నా కోసం తన చదువును కూడ లెక్క చేసుకోవడం లేదు అంది వర్ధనమ్మ బాధతో మెలికలు తిరిగిపోతూ

చంద్రం ఎందుకమ్మా వాడిని పరీక్షకు వెళ్ళని నేనే నిన్ను దగ్గరుండి డాక్టరు దగ్గరకు తీసుకెళతాను అన్నాడుమౌళి కను కొలుకుల నుండి జాలువారుతున్న నీటి బొట్లను చేత్తో తుడుచుకుంటూ

మౌళి మాటలకు లోలోన పొంగిపోయింది వర్ధనమ్మ తన పాచిక పారినందుకెంతో సంతోషంగా వుంది ఐతే ఆ ఆనందం బహిర్గతం కాకుండా ప్రయత్నిస్తూ నా మీద నీకున్న ప్రేమకొద్దీ అలా అంటున్నావు చాలా సంతోషం బాబు కాని నీ చదువు ఏమైపోతుందోనని దిగులుగా వుంది అంది వర్ధనమ్మ

మరేం పరవాలేదు ఇవాళ కాకుంటే అక్టోబరు పరీక్షలలో కూర్చుంటాను నా గురించి దిగులు పడకు వెంటనే బయలుదేరమ్మా తొందరపెట్టాడు మౌళి

ఆ క్షణం వరకు గుండ్రాయిలా వున్న వర్ధనమ్మకు ఏం రోగం వచ్చిందా అని ఆశ్చర్యపొయారంతా కావాలనే మౌళిని పరీక్షకు కూర్చోనీయకుండా చేయడానికి ఆమె పన్నిన పన్నాగమని అనుకున్నారు

చంద్రం ఇంటర్ పాసవగానే వర్ధనమ్మ భోలెడంత డొనేషన్ కట్టి వాడిని మెడిసన్‌లో చేర్పించింది యస్ యస్ ఎ మంచి మార్కులతో పాసైన మౌళికి హాస్టల్లో సీటు రావడంతో ఇంటర్‌లో చేరాడు

చంద్రం చదువు కోసం వర్ధనమ్మ భూమి పుట్ర అమ్మేసింది గాజు పూస తాకట్టు పెట్టింది

చదువు పూర్తయిన వెంటనే రైల్వేలో ఉద్యోగం దొరికింది చంద్రానికి కలకత్తాలో మెడికల్ ఆఫీసరుగా పోస్టు చేసారు వర్ధనమ్మ ఆనందానికి

# మమతల శిఖరం

అవధుల్లేవు వాడి పేర ఆలయంలో అర్చనలు చేయించింది వాడి ప్రయాణానికి కావలసినవన్నీ సర్ది పెట్టింది

అక్కడకు వెళ్ళగానే ఇల్లూ వాకిలి చూసి నిన్ను తీసుకెళతాను అన్నాడు చంద్రం పెట్టి బెడ్డింగు బండెలో పెడుతూ

అల్లాగే నాయనా

ఆనందంలో ఆమె నయనాలు వర్షించాయి కొడుకును అక్కున జేర్చుకుని ముద్దాడింది

చంద్రం వెళ్ళిన వెంటనే క్షేమంగా చేరినట్లు జాబు వ్రాసాడు ఆ తర్వాత వర్ధనమ్మ ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు లేదు కన్న కొడుకు నిరాదరణను భరించలేకపోయింది వర్ధనమ్మ ఎప్పటికైనా తన కొడుకు తన దగ్గరకు రాకపోతాడా అన్న ఆశతో ఎదురు చూడసాగింది రోజులు నెలలు ఏళ్ళు గడచిపోతున్నాయి చంద్రం జాడే లేదు

వృద్ధాప్యం వంటి మీద పడటంతో ఎటూ కదలలేని స్థితికొచ్చింది వర్ధనమ్మ ఆమె స్థితిని వివరిస్తూ ఆ వూరి కరణంగారు చంద్రానికి ఉత్తరం వ్రాసారు

ఉత్తరం అందుకుని వెంటనే వచ్చాడు చంద్రం

ఎన్నో ఏళ్ళ తర్వాత మళ్ళీ చంద్రాన్ని చూసిన వర్ధనమ్మ సంతోషంలో వుబ్బి తబ్బిబ్బయిపోయింది ఆనందంతో కొడుకును కౌగిలించుకుని ప్రేమగా తల నిమిరింది

వెర్రి ఆనందంలో వర్ధనమ్మ చంద్రం ప్రక్కన నిలబడ్డ అమ్మాయిని గుర్తించనే లేదు

నన్ను క్షమించమ్మా ఈమె నాతోపాటు మా హాస్పటల్‌లోనే పని చేస్తోంది అనివార్య పరిస్థితులలో నీకు మాట మాత్రమైనా చెప్పకుండా ఈ బెంగాలి అమ్మాయిని చేపట్టవలసి వచ్చింది అన్నాడు చంద్రం తన అర్ధాంగిని చూపిస్తూ

నమస్తే ఆంటీజీ అంది అనిత

కొడుకు మాటలకు వర్ధనమ్మ హృదయం కకావికలమైపోయింది చిన్నప్పటి నుండి అతి గారాబంగా పెంచి పెద్ద చేసిన తన కొడుకును పెళ్ళి పీటల మీద కూర్చుంటే చూసి మురిసిపోవాలని ఆ మాతృ హృదయం ఎంతగా తపించిందో వారికేం తెలుసు? ఏది ఏమైనా పరిస్థితులతో రాజీపడటం తప్ప తనిప్పుడు చేయగలిగిందేమీ లేదనుకుని మనసుకు సమాదానపరచుకుంది

ఒరేయ్ చంద్రం నువ్వెళ్ళిన ఈ ఐదేళ్ళలో ఒక్క మారు కూడా ఈ అమ్మ నీకు జ్ఞాపకం రాలేదురా? నిట్టూరుస్తూ అంది వర్ధనమ్మ

అది కాదమ్మా నీకు చెప్పా పెట్టకుండా పెళ్ళి చేసుకున్నందుకు నీవేమంటావోనని భయపడి ఏ విషయం నీకు రాయలేదు ఏడుపు ముఖం పెట్టాడు చంద్రం

రాక రాక వచ్చిన కొడుకుతో ఆ మాట ఎందుకన్నానా అని లోలోన బాద పడింది వర్ధనమ్మ

వారం రోజులపాటు రాత్రి పగలు కొడుకు కోడలు వర్ధనమ్మ మంచం దిగకుండా సేవలు చేసారు కొడుకు తన పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకి వుప్పొంగిపోయింది

ఒక రోజు మధ్యాహ్నం బోజనాలయ్యాక తల్లి దగ్గర కూర్చుని ఆ మాటా ఈ మాటా ముచ్చటిస్తూ అమ్మా ఈ ఇల్లు అమ్మేసి మాతో నువ్వు కూడా వచ్చేయకూడదు అడిగాడు చంద్రం

అలాగే బాబు తప్పకుండా నీతో వచ్చేస్తాను నేనొక్కర్తిని మరిక్కడ వుండలేను ఇతే మనం ఇంటి మీద ఆశ ఏమీ పెట్టుకోనక్కర్లేదు అంది వర్ధనమ్మ

ఆశ్చర్యంగా చూసాడు చంద్రం

వాడి అంతర్యాన్ని గ్రహించిన వర్ధనమ్మ నువ్వెళ్ళిన దగ్గర నుండి నా పోషణకి మందులకు అడిగినప్పుడెల్లా సుబ్బయ్య డబ్బిచ్చాడు అతడి అప్పు ఈ ఇంటికి సరిపడేలా వుంది ఐనా దాని గురించి నువ్వేమీ బాద పడకు నువ్వు ప్రయోజకుడివయ్యావు అదే చాలు అంది






## గడుసులోకం —బాబు




తల్లి మాటలకు దెబ్బ తిన్నట్టిపోయాడు చంద్రం పూర్వం కంటే ఆ వూరిప్పుడు బాగా అభివృద్ధి చెందడం వలన లంకంత వున్న ఆ కొంప ఓ యాభై అరవై వేలు చేయక పోతుందా అని అనుకున్నాడు

సరే ప్రయాణం ఎప్పుడో చెబితే మూటా ముళ్ళూ సర్దేసుకోవచ్చు అన్నది వర్ధనమ్మ చంద్రం నోటి నుండి ఏ మాట రాకపోవడంతో

ప్రస్తుతం మేం వుంటున్న ఇల్లు చాలా ఇరుకైంది మా ఇద్దరికే చాలడం లేదు నువ్వు కూడ వచ్చి ఏం వుంటావు? నేను వెళ్ళగానే మరో పెద్ద ఇల్లు చూసి నిన్ను తీసుకువెళతాను అన్నాడు చంద్రం

ఒకమారు ఇలాగే అని ఐదేళ్ళ తర్వాత కనిపించాడు చంద్రం మళ్ళీ అదే ముక్క వాడి నోటి నుండి రావడంతో వాడి మాటలు నమ్మాలో మానాలో తెలీడం లేదు వర్ధనమ్మకి

సరే బాబు నీకెలా మంచిదనిపిస్తే అలా చెయి" అని వూరుకుంది వర్ధనమ్మ

మర్నాడే భార్యను తీసుకుని ప్రయాణ మయ్యాడు చంద్రం

రోజులు నెలలు గడుస్తున్నాయి మరి చంద్రం రాలేదు సరికదా ఉత్తరం ముక్కైనా వ్రాయలేదు

వర్ధనమ్మ హృదయం కడలిలో ఉవ్వెత్తున ఆలోచనా తరంగాలు లేచి అంతులేని సంచలనాన్ని కలిగిస్తున్నాయి తను చచ్చిపోతే ఇల్లూ వాకిలి ఏమై పోతుందో నన్న భయంతో నే చంద్రం వచ్చాడు తప్ప తన మీదున్న మమకారంతో కాదన్న నిజాన్ని తెలుసుకుని తల్లడిల్లిపోయింది తనకు అందరూ వుండి కూడ వంటరిగా మనుగడ సాగించవలసి వస్తున్నందుకు ఆమెకు దుఃఖం ఆగలేదు అంతులేని ఆలోచనలతో ఆమె ఆరోగ్యం క్షీణించింది భూత భవిష్యత్ వర్తమానాలు కళ్ళ ముందు నాట్యమాడుతూ ఆమెను భయ కంపితురాల్ని చేస్తున్నాయి కేవలం తోడు కోసం పరితపించసాగిందామె మనసు

అమ్మా! కమనీయమైన ఆ సుపరిచిత కంఠం కర్ణభేరిని తాకేసరికి పులకించిపోయిందామె తనువు

గబాలున మంచం మీద నుండి లేచి కళ్ళు తెరచి చూసింది

మౌళి

బాబూ! నువ్వా..." పూడుకుపోయిన ఆమె కంఠం నుండి అతి కష్టం మీద వెడివచ్చాయి ఆ మాటలు.

"ఔను. నేనేనమ్మా నీ మౌళిని దగ్గరకొచ్చి ఆమె తల నిమిరాడు ఆప్యాయంగా అత్యంత బాధాతప్తమైన ఆమె హృదయానికి ఎంతో స్వాంతన కలిగించిందా స్పర్శ పోతున్న ప్రాణాన్ని ఎవరో పట్టుకుని ఆపినట్లుంది కను కొలుకుల నుండి అప్రయత్నంగా ఆనంద భాష్పాలు జాలువారాయి.

"బాబూ నాయనా! అంటూ మౌళిని దగ్గరకు తీసుకుంది వర్ధనమ్మ

ఎవరు కాదనుకున్నా నీకైనా ఈ అభాగ్యురాల్ని చూడాలనిపించినందుకు నాకీ రోజు ఎంతో ఆనందంగా వుంది బాబు విలపించింది కన్న కొడుక్కి దూరమైన ఆ మాతృ హృదయం

చదువైన వెంటనే హైదరాబాదులో ఉద్యోగమవడం వలన మిమ్మల్ని చూడడం అయింది కాదు అనుకోకుండా మన వూరి బ్రిడ్జి నిర్మాణాన్ని తనిఖీ నిమిత్తం నన్ను ఫంపారు ఊళ్ళో దిగగానే 'నిన్ను చూడాలనిపించి పరుగెత్తుకుంటూ వచ్చేసాను. చంద్రం ఏడీ?.." అంటూ నలుదిశలా దృష్టి సారించాడు చంద్రమౌళి

ఏం చెప్పేది బాబు. అంతా నా కర్మఫలం కొడుకేదో ఉద్ధరిస్తాడని వాడి కోసం ఉన్నదంతా ఊడ్చి పెట్టాను రెక్కలొచ్చిన ఆ పక్షికి మరి ఈ తల్లి అవసరం లేకపోయింది

వర్ధనమ్మగారి మాటలకు మౌళి నయనాలు అశృపూరితాలయ్యాయి

అమ్మా నాతో వచ్చేయమ్మా నువ్వొక్కత్తివీ ఇక్కడేం వుంటావు? నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాను నీకే కొరతా రానీయకుండా చూసుకుంటాను బ్రతిమాలుతున్నట్టుగా అన్నాడు మౌళి

నువ్వు నాకు ఏమౌతావని నీతో రమ్మంటావు బాబు ఎదురు ప్రశ్న వేసింది వర్ధనమ్మ

అదేమిటమ్మా అలా అంటావు నువ్వు నాకు ఏమీ కావా? కడుపున పుడితేనే బిడ్డ లేకుంటే కాదు అనుకోకమ్మా అనాథగా నీ గుమ్మంలోకి వచ్చినప్పుడు అన్నం పెట్టిన అన్నపూర్ణవి నువ్వు ఏ తోడూ లేకుండా వంటరిగా బాధ పడుతూ వుంటే నేను చూడలేనమ్మా

బాబూ!

మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్యదేవో భవ అన్నారు పెద్దలను స్తుతించేటప్పుడు మాతృమూర్తికే ప్రథమ స్థానం కల్పించబడింది తల్లి తండ్రి గురువు దైవంతో సమానమని మన శాస్త్రాలు పురాణాలు ఘోషిస్తున్నాయి వారిలో తల్లికి అత్యంత ప్రాదాన్యమివ్వబడింది నేను నీ కడుపున పుట్టకపోయినా నువ్వు నాకు అమ్మవే నమ్మా దానినెవరూ కాదనలేరు అన్నం పెట్టి ఆదరించి అభిమానించిన ప్రతి స్త్రీ మాతృ మూర్తే ఈ అవసాన దశలో నా తల్లికి సేవ చేసుకునే భాగ్యం కలిగించమ్మా కాళ్ళు మీద పడి ప్రాధేయ పడసాగాడు మౌళి

* * * *

తన జీవితానుభవాలన్నీ మీనాక్షి ముందుంచి కళ్ళు వత్తుకుంది వర్ధనమ్మ

ఆవిడ మాటలు విన్నాకా కను విప్పైంది మీనాక్షికి

అంతే వెక్కి వెక్కి ఏడుస్తూ అరుగు మీద పడుకున్న బాబీని గభాలున హృదయానికి హత్తుకుని వాడి ముఖమంతా ముద్దులతో నింపేసింది ▢